క్లుప్తంగా

మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానికి జైలు శిక్ష

గుర్రంపోడు : మైనర్లకు వాహనాలు ఇస్తే వాహన యజమానికి జైలు శిక్ష విధించబడుతుందని ఎస్ఐ పసుపులేటి మధు అన్నారు. మంగళవారం గుర్రంపోడు మండలకేంద్రంలో ప్రధాన కూడలి వద్ద వాహనాల తనిఖీలో భాగంగా వాహనదారులకు అవగాహన కల్పించారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలకు సరైన పేపర్లు లేకపోతే వాహనాలకు సీజ్ చేయనున్నట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపడం, హెల్మెట్‌లు లేకుండా వాహనాలు నడపడం నేరమని అందుకు చాలాన్లు వేయడం జరుగుతుందని అన్నారు. ఈ వారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక


అనూత్న


ఎం. పవన్

హాలియా : జాతీయ స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు హాలియా పట్టణానికి చెందిన లక్ష్య, ఆకాంక్ష ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు జి. అనూత్న, ఎం పవన్ ఎంపికైనట్లు ఆయా పాఠశాలల యాజమాన్యం తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మేడేపల్లి మోహన్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి నెలలో వికారాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో నల్లగొండ జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యవహించిన ఇద్దరు విద్యార్థులు కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో జాతీయస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈనెల 27 నుంచి 31 వరకు బీహార్ రాష్ట్రంలోని గయలో నిర్వహించే 34వ సబ్ జూనియర్ కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున ఆడనున్నట్లు పేర్కొన్నారు. ఈ విద్యార్థులను ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు అభినందించారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి

దేవరకొండ : వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని, ముఖ్యంగా మూగజీవాల కోసం ఏర్పాటు చేసిన నీటి తొట్లలో నీరు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ డానియల్ అన్నారు. మంగళవారం దేవరకొండ మండల పరిధిలోని కొండభీమనపల్లి, పద్మట్‌పల్లి గ్రామాల్లో మూగజీవాల కోసం ఏర్పాటు చేసిన నీటి తొట్లను ఆయన పరిశీలించారు. గ్రామపంచాయతీ సిబ్బంది నీటి తొట్లను శుభ్రం చేసి ఎల్లప్పుడూ అందులో నీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. అనంతరం పద్మట్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

ఆలయ హుండీ చోరీ

మాడుగులపల్లి : మండలంలోని కేశవాపురంలోని శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయంలో హుండీ చోరీకి గురైన ఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయంలోకి సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చొరబడి ఆలయ హుండీని దొంగలించారని తెలిపారు. దొంగలించిన హుండీని పగులగొట్టి అందులోని నగదును అపహరించి ఆలయానికి కొద్ది దూరంలో ఉన్న వాగు పక్కన పడేసి దుండగులు పరారైనట్లు తెలిపారు. ఈ హుండీలో సుమారు రూ.3వేల నగదు చోరీకి గురైనట్లు నిర్గటి రాంరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బత్తాయి తోట దగ్ధం

గుర్రంపోడు : మండలంలోకి కొప్పోలు గ్రామంలో తిరుగుడు లింగారెడ్డి అనే రైతుకు చెందిన బత్తాయి తోటలో 70 చెట్లు అగ్ని ప్రమాదంలో కాలిపోయాయి. పక్క రైతు తన భూమిలో గడ్డికి నిప్పుపెట్టగా అవి వ్యాపించి పక్కనే ఉన్న బత్తాయి తోటలోని కంచె వెంట గల చెట్లు పూర్తిగా కాలిపోయాయి.

పాత దరఖాస్తులను తొలగించాలని వినతి

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ టౌన్ : గతంలో బీసీ కార్పొరేషన్ రుణాలకు కోసం చేసుకున్న దరఖాస్తులను ఆన్‌లైన్‌లో తొలగించాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మంగళవారం వినతిపత్రం అందజేశారు. రాజీవ్ యువ వికాసం పథకానికి లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకుంటే ముందుగానే దరఖాస్తులు చేసుకున్నట్లు చూపిస్తుందని, ఈ సమస్య తక్షణమే పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై స్పష్టమైన విధి విధానాలను ప్రకటించాలని కోరారు. అదే విధంగా యువజన విభాగం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాంకు కూడా విజ్ఞప్తి చేశారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

పెద్దవూర : మండల కేంద్రంలోని రంగప్పకాలనీలో మంగళవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పబ్బు యాదగిరిగౌడ్, ఏఎంసీ డైరెక్టర్ ఊరె వెంకన్న, కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఉన్నారు.

ఎన్నాళ్లీ 'దుమ్ము' కష్టాలు?

- నత్తనడకన వంతెన నిర్మాణ పనులు
- పెద్దవూర మండల కేంద్రంలో పూర్తి కాని జాతీయ రహదారి విస్తరణ
- రెండేళ్లుగా ఇబ్బంది పడుతున్న ప్రజలు


జడ్చర్ల–కోదాడ జాతీయ రహదారిపై బ్రిడ్జి వద్ద దుమ్ము లేపుతున్న వాహనాలు

పెద్దవూర : మండల కేంద్రంలోని చిన్నవాగుపై జడ్చర్ల–కోదాడ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చేపడుతున్న వంతెన నిర్మాణ పనులు మందకోడిగా సాగుతున్నాయి. మూడు వంతెనలలో రెండు పూర్తికాగా పక్కనే మరో వంతెన నిర్మాణం చేపడుతున్నారు. దీనికి రెండువైపులా కొంతదూరం కంకరపోసి బీటీ వేయకుండా వదిలేశారు. దీంతో ఈ ప్రదేశంలో వాహనాలు వెళ్లినప్పుడు దుమ్ము విపరీతంగా లేస్తుంది. దుమ్ము లేవకుండా సంబంధిత కాంట్రాక్టర్ ట్యాంకర్లతో నిత్యం నీళ్లను పోయించాల్సి ఉండగా అదేమి పట్టడం లేదు. నాగార్జునసాగర్ ప్రపంచ పర్యాటక ప్రదేశం కావడం, మిర్యాలగూడలో వడ్ల మిల్లులతో పాటు సిమెంట్ ఫ్యాక్టరీలు ఉండటంతో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి. వంతెన నిర్మాణం చేపడుతున్న ప్రదేశానికి రెండువైపులా ఇళ్లతో పాటు దుకాణాలు ఉన్నాయి. వాహనాలు వెళ్లే సమయంలో దుమ్ము లేస్తుండటంతో ఇబ్బందులకు గురవుతున్నట్లు, దుకాణాలు, ఇళ్లలో దుమ్ము అంతా పేరుకుపోతుందని, సంబంధిత కాంట్రాక్టర్‌కు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాహనాలు వెళ్తున్న సమయంలో దుమ్ము లేస్తుండటంతో ద్విచక్రవాహనదారుల కళ్లలో పడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వంతెన వరకు బీటీ రోడ్డు వేసి దుమ్ము లేవకుండా చూడాలని వాహనదారులు, మండల ప్రజలు కోరుతున్నారు.

ఆదమరిస్తే అంతే..

దీనికితోడు మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద కోదాడ–జడ్చర్ల జాతీయ రహదారి ప్రమాదకరంగా మారింది. రెండేళ్ల క్రితం మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. కోదాడ–జడ్చర్ల జాతీయ రహదారి, నాగార్జునసాగర్–హైదరాబాద్ ప్రధాన రహదారులు కొండమల్లేపల్లి నుంచి పెద్దవూర మండల కేంద్రం వరకు ఒకే రహదారిగా ఉంది. వై జంక్షన్ నుంచి ఈ రహదారులు వేరవుతాయి. మండల కేంద్రంలో సెంటర్ నుంచి మిర్యాలగూడ రోడ్డులో మొత్తం కిలోమీటర్ మేర రెండు వైపులా సర్వీస్ రోడ్డును వేసి మధ్యలో రోడ్డును అలాగే వదిలివేశారు. మిర్యాలగూడెం వైపు నుంచి వచ్చే రోడ్డు రెండు వైపులా సర్వీస్ రోడ్లు వేసి మధ్యలో అలాగే వదిలేశారు. సర్వీస్ రోడ్డు ప్రారంభమయ్యే ప్రదేశంలో వాహనదారులకు దగ్గరకు వచ్చేదాకా మధ్యలో రోడ్డు వేయని విషయం కనిపించడం లేదు. గత సంవత్సరం క్రితం రాత్రి సమయంలో ద్విచక్ర వాహన దారుడు నేరుగా వెళ్లి కిందపడి ప్రాణాలు కోల్పోయాడు. నెల రోజుల వ్యవధిలో రెండు కార్లు, ఒక ఆటో బోల్తా పడి తీవ్ర గాయాలైన ఘటనలు కోకొల్లలు. సర్వీస్‌రోడ్డు ప్రారంభమయ్యే దగ్గర మధ్యలో వేయని రోడ్డు ప్రమాదకరంగా మారింది.


రోడ్డు మధ్యలో పోసిన మట్టి

దుమ్ముతో ఇబ్బంది పడుతున్నాం



వంతెన నిర్మాణ పనులు మందకోడిగా సాగుతుండటంతో వచ్చిపోయే వాహనాలతో లేస్తున్న దుమ్ముతో నిత్యం సవాసం సాగిస్తున్నాము. దీంతో శ్వాసకోశ వ్యాధులతో బాధపడాల్సి వస్తుంది. రెండు వంతెనలలో ఒకటి పూర్తయినా వంతెన వరకు బీటీ రోడ్డు వేయకుండా అలాగే వదిలేసి మరో వంతెన నిర్మాణం చేపడుతున్నారు. దీంతో కంకరరోడ్డుపై వాహనాల రాకపోకలతో దుమ్ము లేస్తుంది. ఎన్నిసార్లు దుకాణాన్ని ఊడ్చినా మరలా దుమ్ముతో నిండిపోతుంది.

–కర్నాటి అంజిరెడ్డి, పెద్దవూర

గ్రాండ్ మాస్టర్‌గా ఎదగాలి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


కార్తికేయను అభినందిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : చిన్నారి కార్తికేయ భవిష్యత్తులో చెస్ గ్రాండ్‌మాస్టర్‌గా ఎదగాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్తికేయను, తల్లిదండ్రులు మహేష్, చంద్రకళ, కోచ్ మాశెట్టి దివ్యశ్రీలను అభినందించి స్వీట్లు తినిపించారు. పదేళ్ల వయస్సులోనే కార్తికేయ చెస్‌లో నూతన రికార్డు సృష్టించి నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించడం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో కార్తికేయ ప్రపంచస్థాయి గ్రాండ్‌మాస్టర్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాశెట్టి శ్రీనివాస్, మహబూబ్‌అలీ, బెజ్జం సాయి, ఖాజా హమీదొద్దీన్, ఎండి.అస్లాం, ప్రభా వెంకన్న, అయూబ్, మందా సైదులు, రాంప్రసాద్, మనోజ్, వేణురెడ్డి, నక్క శ్రీనివాస్, జయరాజ్, నాగేందర్ పాల్గొన్నారు.

29న కవి సమ్మేళనం

దేవరకొండ : ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 29న కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలంగాణ సాహిత్య సాంస్కృతిక అధ్యయన వేదిక అధ్యక్షుడు పర్నా వాసుదేవరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవరకొండ పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహించనున్న కవి సమ్మేళనానికి దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని కవులు, సాహితీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని తమ కవితలను వినిపించాలని ఆయన కోరారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి


మాడుగులపల్లి : మాట్లాడుతున్న డీఎస్పీ

మాడుగులపల్లి : యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి మార్గంలో నడవాలని డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మాడుగులపల్లి మండల కేంద్రంలో నల్లగొండ కళాజాతా బృందంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత డ్రగ్స్, గంజాయి వంటి బారిన పడి తమ భవిష్యత్తును పాడుచేసుకోవద్దని సూచించారు. భవిష్యత్‌లో మంచి స్థానాలకు చేరుకొని తల్లిదండ్రులు కోరుకున్న ఆశయాలను సాధించాలన్నారు. అదేవిధంగా రోడ్డు భద్రత నియమాలను, సైబర్ నేరాలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కృష్ణయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై అవగాహన

మిర్యాలగూడ అర్బన్ : మిషన్ పరివర్తన్‌లో భాగంగా మంగళవారం పట్టణంలోని ఎన్నెస్పీ క్యాంపు గ్రౌండ్ లో వాకర్స్, వివిధ వర్గాల ప్రజలకు టూ టౌన్ పోలీసులు మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమంలో నిర్వహిచారు. ఈ సందర్భంగా డ్రగ్స్, గంజాయి, వంటి మాదక ద్రవ్యాల వలన కలిగే నష్టాలను వివరించారు. సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతాయి. ఆన్‌లైన్ మోసాలను ఎలా పసికట్టాలి అనే విషయాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మట్టయ్య, హెడ్ కానిస్టేబల్ బిక్కు నాయక్, కానిస్టేబుళ్లు సుర, కళ్యాణ్, ఉపెందర్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

దుండగుడిని కఠినంగా శిక్షించాలి


దేవరకొండ : అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న న్యాయవాదులు

దేవరకొండ : హైదరాబాద్‌లో న్యాయవాది ఇజ్రాయిల్‌ను దారుణంగా హత్య చేసిన దుండగుడిని కఠినంగా శిక్షించాలని దేవరకొండ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గాజుల ఆంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. అనంతరం పట్టణంలోని భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు షౌకత్‌అలీ, ముస్తాక్ అహ్మద్, మాడెం రాములు, ఉమామహేశ్వర్, రమేష్, సురేష్, రియాజ్, శ్రీనివాస్, అశోక్ గౌడ్, రవి, కృష్ణ, కిషన్, జగదీశ్వర్, యాదయ్య, గణేష్, రమేష్, సాయి, పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : న్యాయవాది హత్యకు నిరసనగా మంగళవారం మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించి కోర్టు బయట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం బార్ అసోసియేషన్ భవనంలో అత్యవసర సమావేశం న్యాయవాదికి రెండు నిమిషాలు మౌనం పాటించి న్యాయవాది మృతికి సంతాపన్ని ప్రకటించారు. అసోసియేషన్ కార్యదర్శి సకినాల వేలాద్రి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఇబ్రహీం, కోశాధికారి పవన్‌కుమార్, న్యాయవాదులు శ్రీనివాస్‌రెడ్డి, రమణారెడ్డి, వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీను, సైదులు, మట్టయ్య, రాజేష్, భాస్కర్, వేణు, ఎల్లయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం


ఆర్థికసాయం అందజేస్తున్న అమ్మనాన్న ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ, గ్రామ పెద్దలు

నిడమనూరు : పేదలకు అండగా అమ్మనాన్న ఫౌండేషన్ సేవలందిస్తుందని ఫౌండేషన్ చైర్మన్ పేలపూడి బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ బాలకృష్ణ మాట్లాడుతూ బంకాపురం గ్రామానికి చెందిన కొంగల ఆంజనేయులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆంజనేయులకు వైద్యసేవల కోసం పలువురు దాతల నుంచి సేకరించిన రూ.లక్షా 7 వేల 700లు బాధితుడికి అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వున్నం చిన వెంకటేశ్వర్లు, చిరుమామిళ్ల శ్రీనివాస రావు, పాంపాటి యాదగిరి, గుండం రాజు, బొంగరాల శ్రీనివాస్, రాంబాబు, చిన సత్యనారాయణ, గోపాల్ రావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పన్నులు చెల్లించకుంటే ఆస్తులు జప్తు చేస్తాం

- సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్


మిర్యాలగూడ టౌన్ : దుకాణాలు సీజ్ చేయిస్తున్న సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

మిర్యాలగూడ టౌన్ : ఆస్తి పన్ను బకాయిలను చెల్లించకుంటే ఆస్తులను జప్తు చేస్తామని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని మొండి బకాయిదారులకు సంబంధించిన షాపులను మున్సిపల్ ఆర్ఓ జ్ఞానేశ్వరీతో కలిసి సబ్ కలెక్టర్ సీజ్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి ఆస్తి పన్నులే కీలకమని, ఆదాయ వనరులు, రోడ్ల నిర్వహణ, పారిశుద్ధ్య, నీటి సరఫరా, తదితర వాటి అవసరాల కోసం ఉపయోగించనున్నట్లు తెలిపారు. ఆస్తి పన్నుల చెల్లింపు జాప్యంతో అభివృద్ధిని ప్రభావితం చేస్తుందన్నారు. ఈ నెల 31వ తేది వరకు వంద శాతం పన్నులను వసూలు చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఆస్తి పన్నులతో పాటు నీటి పన్నులు చెల్లించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం 23లక్షల పై చిలుకు వసూలు అయినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈఈ వెంకన్న, ఆర్ఐలు సాంబయ్య, సాజీ, టీపీఎస్ అంజయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణలతో పాటు వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.

ఆస్తి పన్ను వసూలు లక్ష్యం పూర్తిచేయాలి

మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఆస్తి పన్ను ఈనెల 31వ తేదీలోగా రూ.2కోట్ల వరకు వసూలు చేయాలని, అందుకు వార్డు ఆఫీసర్లకు మెప్మా ఆర్పీలను కూడా భాగస్వాములను చేయాలని మిర్యాలగూడ నారాయణ్ అమిత్ అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ రెవెన్యూ, వార్డు ఆఫీసర్లు, మెప్మా ఆర్పీలతో పాటు మున్సిపల్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ముమ్మరంగా వసూలు చేసి లక్ష్యాన్ని అధికమించాలన్నారు. రాష్ట్రంలో టాప్ టెన్‌లో మిర్యాలగూడ వసూళ్లలో ఐదో స్థానంలో ఉందన్నారు. 31వ తేదీ వరకు లక్ష్యాన్ని పూర్తి చేసి మొదటి స్థానంలోకి వచ్చే విధంగా కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో మండల తహసీల్దార్ హరిబాబు, మున్సిపల్ డీఈఈ వెంకన్న, ఆర్ఓ జ్ఞానేశ్వరీలతో పాటు సిబ్బంది ఉన్నారు.

ఇఫ్తార్ విందుల తేదీలు తెలియజేయాలి

మిర్యాలగూడ : మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రభుత్వ దావత్ ఇఫ్తార్ విందులు నిర్వహించే తేదీలు, జరిగే ప్రదేశం ముస్లిం నేతలు నిర్ణయించి తెలియజేయాలని సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన అఖిలపక్ష నాయకులు, ముస్లిం నేతల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మిర్యాలగూడ మండలం, పట్టణానికి రూ.2లక్షలు, వేములపల్లి, మాడ్గులపల్లి, దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాలకు రూ.50వేలు చొప్పున ఇఫ్తార్‌కు మంజూరయ్యాయని తెలిపారు. ఈ సమావేశంలో డీఏఓ శ్రీనివాస్‌శర్మ, తహసీల్దార్లు హరిబాబు, సురేష్, జవహర్, పుష్పలత, సీఐ సోమనర్సయ్య, వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు మట్టయ్య, మాజీ కౌన్సిలర్లు ఎండీ జాని, మోయిజ్, ఇలియాస్‌లు పాల్గొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం : జెడ్పీసీఈఓ


హాస్టల్ విద్యార్థులతో మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి

మిర్యాలగూడ టౌన్ : జిల్లాలోని 59 ఎస్సీ హాస్టళ్లలో పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేస్తున్నామని జెడ్పీ సీఈఓ, ఎస్సీ సంక్షేమ శాఖ ఇన్‌చార్జ్ డిప్యూటీ డైరెక్టర్ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి పట్టణంలోని ఖమ్మం రోడ్డులోని తహసీల్దార్ కార్యాలయం పక్కనే ఉన్న ఎస్సీ బాలికల హాస్టల్‌ను ఆయన సందర్శించారు. అనంతరం వంట గది, బిల్డింగ్‌తో పాటు తదితర వాటిని పరిశీలించి మాట్లాడారు. ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించి అనంతరం ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలన్నారు. పరీక్షల సమయంలో భయం అనేది ఉండవద్దన్నారు. ప్రస్తుతం తాను ఎస్సీ డీడీగా నూతనంగా ఇన్‌చార్జ్ బాధ్యతలను చేపట్టడం జరిగిందని, అన్నీ హాస్టళ్లను సందర్శించినట్లు తెలిపారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఏఎస్‌డబ్ల్యూఓ వెంకటకృష్ణ, హాస్టల్ వార్డెన్ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలని సీపీఎం ధర్నా


చింతపల్లి : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు


దామరచర్ల తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

చింతపల్లి : తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 28న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కమ్మలపల్లి ఆనందు, మండల కార్యదర్శి రాములు, పోలే యాదయ్య, పెద్దయ్య, బాలయ్య, వెంకటయ్య, శ్రీను, యాదయ్య పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల కేటాయించాలని ధర్నా

నిడమనూరు : ఇళ్ల స్థలాల కోసం సీపీఎం ఆధ్వర్యంలో నిడమనూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా చేపట్టారు. ధర్నానుద్దేశించి సీపీఎం జిలా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడంలో ప్రభుత్వాలు, అధికారులు అలసత్వం వహిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్,మండల కమిటీ సభ్యుడు కొమాండ్ల గురువయ్య,, చంద్రశేఖర్,ఎస్ ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, సోమయ్య, మహేష్, నాగరాజు పాల్గొన్నారు.

వరి ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలి

వేములపల్లి : రైతులు పండించిన వరి సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం రూ.2800 గిట్టుబాటు ధర చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పరుశురాములు, శ్రీనివాస్, రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధని, శ్రీకర్, వెంకన్న, ప్రణీత్‌రెడ్డి, సైదులు, సైదులు, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, మల్లిఖార్జున్‌రావు, నరసింహారావు పాల్గొన్నారు.

పెద్దవూర : మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సీహెచ్ లక్ష్మీనారాయణ, మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య, నాయకులు బషీర్, మల్లయ్య, నాగార్జున, వెంకటయ్య, సైదమ్మ, వెంకన్న, లక్ష్మమ్మ, పాల్గొన్నారు.

మిర్యాలగూడ : దామరచర్ల మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం నాయకులు మంగళవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, రేషన్‌కార్డులు అందించాలన్నారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో వినోద్‌నాయక్, పాపానాయక్, దయానంద్, కోటిరెడ్డి, మట్టారెడ్డి, విజయ్, కాంతారావు, దుర్గయ్య, శాంతమ్మ, పాల్గొన్నారు.

నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు



ర్యాలీలో పాల్గొన్న ఆశా వర్కర్లు, సీఐటీయూ నాయకులు

పెద్దవూర : ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించకుండా అక్రమ అరెస్టులతో, నిర్బంధాలతో ఉద్యమాలను ఆపాలని చూస్తే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలో ఆశా వర్కర్ల చలో హైదరాబాద్ సందర్భంగా అక్రమ అరెస్టులకు నిరసనగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రశ్నించే హక్కులను కాలరాసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. బడ్జెట్‌లో ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలుగా నిర్ణయించి ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, అర్హులైన వారిని సెకండ్ ఏఎన్ఎంలుగా ప్రమోషన్లు కల్పించాలని, ప్రసూతి సెలవులపై సర్క్యులర్‌ను వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్‌కే బషీర్, ఆశ యూనియన్ జిల్లా నాయకురాలు జంపాల వెంకటమ్మ, డి.నాగార్జున, మల్లయ్య పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

పెద్దవూర : లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా ఏఎంసీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం మండలంలోని పులిచర్ల గ్రామంలో లయన్స్ క్లబ్ హాలియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. అనంతరం పశువులకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, కార్యదర్శి వెంకట్‌రెడ్డి, డైరెక్టర్లు ఎస్‌కే గౌస్, లక్ష్మయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వీరమళ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సక్రునాయక్ పాల్గొన్నారు.


పులిచర్లలో పశు వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న లింగారెడ్డి, శేఖర్‌రెడ్డి

మహిళా రైతులకు వ్యవసాయ పనిముట్లు

హాలియా : వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా మహిళా రైతులకు ఎస్ఎంఏఎం (సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకానిజేషన్) పథకం 2024–25 ద్వారా 50 శాతం రాయితీపై ట్రాక్టర్‌కు సంబంధించిన వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి సరిత తెలిపారు. ఎకరా, అర ఎకర భూమి ఉన్న రైతులు వ్యవసాయ యాంత్రీకరణ పథకానికి అర్హులని, పట్టాదారు పాస్ బుక్ మహిళా రైతుల పేరు మీద ఉండాలని పేర్కొన్నారు. బ్యాటరీ ఆపరేటర్ పంపులు, పవర్ స్ప్రేయర్స్, కల్టివేటర్లు, స్టాబేలర్, రోటోవెటర్స్ మంజూరయ్యాయని వివరించారు. ఆసక్తి గల మహిళా రైతులు పాస్ బుక్ ఆధార్‌కార్డు జిరాక్స్, ట్రాక్టర్ ఆర్సీ జిరాక్స్ ప్రతులు, పాస్ ఫోటోతో ఈనెల 26వ తేదీలోపు అనుముల మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

బ్రాహ్మణ సంఘం భవనం ఏర్పాటు చేయాలి

దేవరకొండ : దేవరకొండలో బ్రాహ్మణ సంఘం భవనాన్ని ఏర్పాటు చేయాలని రంగారెడ్డి జిల్లా బ్రాహ్మణ అభ్యుదయ సంఘం గౌరవ అధ్యక్షుడు బ్రహ్మశ్రీ దేగం భాస్కరశర్మ అన్నారు. మంగళవారం పట్టణంలోని కోదండ రామాలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ విశ్వావసునామ సంవత్సర నూతన పంచాంగాన్ని ఆవిష్కరించారు. సంఘం భవనానికి రూ.51వేల విరాళం ప్రకటించారు. అధ్యక్షుడు కుర్మేటి రవిప్రసాద్‌శర్మ వంశీకృష్ణ, సురభి కృష్ణ మూర్తి ఉన్నారు.